- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

ఆదివారం
26-04-2026

సంపుటి : 01 సంచిక :35 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr.NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 35 NAMASTEY MAHAAPRABHA

### రాజస్థాన్‌తో హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో
## సన్‌రైజర్స్ గెలుపు..

- ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్‌కు ఐదో విక్టరీ
- రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం
- వృథాగా మారిన వైభవ్ సూర్యవంశీ సెంచరీ



**హైదరాబాద్, ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా నాలుగో విజయం సాధించింది. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన హై స్కోరింగ్ మ్యాచులో సన్ రైజర్స్.. ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. 6 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్‌కు దిగిన సన్ రైజర్స్.. మరో 9 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించింది. 229 పరుగుల -మిగతా 3 లో

### యూఏఈ కీలక నిర్ణయం..
## ఏఐతోనే 50 శాతం ప్రభుత్వ సేవలు..!



3 లో

### తెలంగాణ రాజకీయ యవనికపై
# కొత్త పార్టీ

## కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కేసీఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత




**హైదరాబాద్, ఏప్రిల్ 25( మహాప్రభ)**
తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, -మిగతా 3 లో

**పాంచజన్యం పేరుతో 5 హామీలు**

- విద్య: ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య. ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఉచిత విద్యను అందిస్తాం.
- వైద్యం: ఏ రోగానికైనా, ఏ ఆస్పత్రికి వెళ్లినా పూర్తి ఉచితంగా వైద్యం అందేలా చూస్తాం.
- వ్యవసాయం: 'రైతే రాజు' నినాదాన్ని నిజం చేస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేస్తాం.
- ఉపాధి: తమ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు.
- సామాజిక న్యాయం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సమన్యాయం









### మమత, మోడీ..
## ఇద్దరూ ఇద్దరే

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోంది
- ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

**కోల్‌కతా, ఏప్రిల్ 25( మహాప్రభ)**
ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని -మిగతా 3 లో

### నార్వేలో పిల్లలకు సోషల్
## మీడియా నిషేధం!





3 లో

### సంపన్నుల..
## ఇండియా

**ప్రస్తుతం భారత్‌లో 207 మంది బిలియనీర్లు**

- 2031 నాటికి 51 శాతం పెరిగి 313కు చేరే అవకాశం
- అత్యంత ధనవంతులున్న మహానగరంగా ముంబయి
- టెక్నాలజీ, ఇండస్ట్రియల్, క్యాపిటల్ రంగాల్లో విశేష వృద్ధి

**న్యూఢిల్లీ ఏప్రిల్ 25( మహాప్రభ)**
భారతదేశం తన రూపురేఖల్ని మార్చుకుంటోంది. పేద దేశంగా.. డెవలప్ అవుతున్న దేశమన్న దశ నుంచి.. తనను తాను మార్చుకుంటూ దూసుకెళ్తోంది. భారత్‌లో బిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గడిచిన ఐదేళ్లలో పెరిగిన బిలియనీర్లు మాత్రమే కాదు రానున్న ఐదేళ్లలోనూ అంతకు మించిన దూకుడు నమోదవుతుందన్న -మిగతా 3 లో



### కవిత పార్టీతో
## ఒరిగేదేమి లేదు

- తెలంగాణలో వచ్చిదే బీజేపీయే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**హైదరాబాద్ ఏప్రిల్ 25( మహాప్రభ)**
కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ -మిగతా 3 లో

## ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

- కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఏప్రిల్ 25( మహాప్రభ)**
బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు -మిగతా 2 లో

### మే 5నుంచి
## బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



**కోల్‌కతా, ఏప్రిల్ 25( మహాప్రభ)**
ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని -మిగతా 3 లో


### ఏరో హబ్‌గా..
# తెలంగాణ

## కొత్త పరిశ్రమలకు చేయూతనిస్తాం

- స్కిల్ వర్సిటీని ఏరోస్పేస్ పరిశ్రమలు వినియోగించుకోవాలి
- యువతలో సాంకేతిక స్కిల్స్ పెంచేందుకే వర్సిటీ ఏర్పాటు
- స్కై రూట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని, యువతను సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శివార్లలో ఉన్న స్కై రూట్ ఏరోస్పేస్ ను శనివారం సందర్శించారు. అక్కడి కార్యకలాపాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏరోస్పేస్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. -మిగతా 3 లో



### ప్రధాని నరేంద్రమోదీ
## తెలంగాణ పర్యటన ఖరారు

- మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ
- పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 25( మహాప్రభ)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ -మిగతా 3 లో

### ఒరిజినల్ ఎప్పటికీ
## ఒరిజినలే!

- కవిత కొత్త టీఆర్ఎస్‌పై బీఆర్ఎస్ సెటైర్!
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త రాజకీయ పార్టీ
- పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)'గా నామకరణం
- ఒరిజినల్, ఫేక్ ఉత్పత్తుల ఫొటోలను షేర్ చేసిన బీఆర్ఎస్




**హైదరాబాద్, ఏప్రిల్ 25( మహాప్రభ)**
తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని పేరు పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ సెటైరికల్ పోస్టు పెట్టింది. కోల్‌గేట్ టూత్ పేస్ట్, బిస్లేరీ వాటర్ బాటిల్‌కు సంబంధించి ఒరిజినల్, నకిలీ ఉత్పత్తుల ఫొటోలను పక్కపక్కనే జోడించింది. దీనికి "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!" అనే క్యాప్షన్‌ను జత చేసింది. కవిత తన పార్టీకి టీఆర్ఎస్ అని పేరు పెట్టుకున్నప్పటికీ, -మిగతా 3 లో

## అంతర్జాతీయ స్థిరత్వానికి

# ఇరాన్ నుంచి ముప్పు

### అందుకే ప్రమాదకర ఆపరేషన్ : పీట్ హెగ్సెత్



**న్యూఢిల్లీ ఏప్రిల్ 25( మహాప్రభ)**
అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉన్నదని, అందుకే తాము సాహసోపేతమైన, ప్రమాదకరమైన మిషన్‌ను చేపట్టామని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ అన్నారు. హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. ఈ జలసంధిపై నియంత్రణను మరింతకాలం పొడిగిస్తామని స్పష్టంచేశారు. హార్మూజ్ జలసంధి వద్ద అమెరికా నేవీ దిగ్బంధనాన్ని ఆయన ఉక్కు కవచంతో పోల్చారు. ఇది శాశ్వత నిర్బంధంగా కొనసాగే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్ తన అణ్వాయుధాల తయారీని విడనాడే వరకు ఆ దేశంపై ఒత్తిడి ఉంటుందని హెగ్సెత్ స్పష్టంచేశారు. తమ అనుమతి లేకుండా హార్మూజ్ జలసంధిని ఏ రవాణా నౌక దాటదని హెచ్చరించారు. జలసంధిలో నౌకలపై దాడులు చేస్తూ టెహ్రాన్ సముద్రపు దొంగల మాదిరిగా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. ఇరాన్ సముద్ర భద్రతను అస్థిరపరుస్తోందని విమర్శించారు. తమ దిగ్బంధనం గల్ఫ్ దాటి విస్తరిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని కాపాడేందుకు తాము ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామని అన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ పరోక్ష చర్చలకు సిద్ధమైన సమయంలో హెగ్సెత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన

# కేంద్ర హోంమంత్రిపై కేసు వేస్తాం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 25( మహాప్రభ)**
పశ్చిమబెంగాల్ లో హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై తాము చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. కేంద్ర హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదని ఆమె అన్నారు. హోంమంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయని విమర్శించారు. అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలువాలనుకుంటే ఎప్పటికీ గెలువలేరని స్పష్టంచేశారు. బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించరని చెప్పారు.హుగ్లీలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో మమతాబెనర్జి ప్రసంగించారు.



ఈ సందర్భంగా శుక్రవారం కేంద్రహోంమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంమంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను మమత తీవ్రంగా తప్పుపట్టారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 23న తొలి విడత ఎన్నికల పోలింగ్ పూర్తయ్యింది. ఏప్రిల్ 29న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. గతంలో దశాబ్దాల తరబడి బెంగాల్‌ను ఏలిన వామపక్షాలు ఇప్పుడు నామమాత్ర పార్టీలుగా మారిపోయాయి.

## యోగి పాలనలో పరాకాష్టకు

# మహిళలపై అత్యాచారాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఉత్తరప్రదేశ్ లో యోగి ప్రభుత్వ పాలనలో మహిళలపై అత్యాచారాలు పరాకాష్టకు చేరాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ ఎంపి ప్రియాంక గాంధీ శనివారం పేర్కొన్నారు. ఒక మహిళపై అత్యాచారం జరిగిన ప్రతిసారి బాధితురాలి కుటుంబాన్ని మరింత వేధించడం లిఖించని చట్టంగా మారిందని మండిపడ్డారు. ఘాజీపూర్ లో ఒక బాలిక హత్య, ఆందోళనలకు, నిరసనలకు దారితీసిన ఘటనపై ప్రియాంక గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘాజీపూర్ లో బాలిక హత్య కేసులో , మొదట కేసు నమోదు చేసేందుకు విముఖత చూపడం, ఆ తర్వాత బాధితురాలి కుటుంబానికి బెదిరింపులు, అధికార హోదాలో ఉన్న వ్యక్తులు గందరగోళం సృష్టించడం వంటి రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు



విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో మహిళపై అత్యాచారం జరిగినప్పుడల్లా, బాధితురాలిని మరింత వేధించడం అనేది లిఖించని చట్టంగా మారిందని అన్నారు. మహిళల గురించి ప్రధాని మోడీ ఇచ్చే వాగ్దానాలు కేవలం బూటకమని అన్నారు. ఉన్నావో, హత్రాస్, ప్రయాగ్ రాజ్, ఘాజీపూర్ ఎక్కడైతే మహిళలపై అన్యాయం జరిగిందో, అక్కడ బిజెపి తనకున్న పూర్తి అధికారంతో బాధితురాలికి వ్యతిరేకంగా, అణచివేసే వారి పక్షాన నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఈ అన్యాయాన్ని చూస్తున్నారని అన్నారు.బిజెపి పాలనలో అణగారిన, వెనుకబడిన వర్గాలపై అక్రమాలు అనేక రెట్లు పెరిగాయని యుపి కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ పేర్కొన్నారు. అధికారుల మద్దతుతోనే ఘాజీపూర్ లో రాజకీయ కార్యకర్తల బృందంపై దాడి జరిగిందని, తమ హక్కులను డిమాండ్ చేసే గొంతుకలను అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం గూండాలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. గతవారం ఘాజీపూర్ లోని కటారియాలో విశ్వకర్మ సామాజిక వర్గానికి చెందిన 16ఏళ్ల బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే.

## ఉత్తరప్రదేశ్ లో

# ఘోర రోడ్డు ప్రమాదం

### - పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ ఐదుగురు మృతి




**లక్నో ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఉత్తరప్రదేశ్ లో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన బర్సత్ పూర్ అహిరాని జాతీయ రహదారిపై శనివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో జరిగింది. ఒక స్కార్పియో వాహనం అదుపుతప్పి పక్క రోడ్డుపైకి దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న ట్రైలర్ ట్రక్కును బలంగా ఢీకొట్టిందని ఘోసి సర్కిల్ ఆఫీసర్ జితేంద్ర సింగ్ తెలిపారు. రాంచీలో కుమార్తె వివాహ వేడుకకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్కార్పియో వాహనంలో ఉన్న ఐదుగురు అక్కడిక్కడే మృతి చెందారని ఆయన అన్నారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని పోలీసులకి సమాచారమందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మౌలోని జల్లా ఆసుప్రతికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.కాగా, మృతులను వినయ్ శ్రీవాత్సవ (53), ఆయన కుమారుడు క్రితార్థ్ శ్రీవాత్సవ (27), ఆయన భార్య అర్చన, రవీంద్ర యాదవ్ (20), పురుషోత్తం కుమార్ (28)లుగా పోలీసులు ధృవీకరించారు.

## ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి..

### -పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ తో భేటీ

**టెహ్రాన్ : ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో ఇస్లామాబాద్ లో శనివారం భేటీ అయ్యారు. ఇరు నేతలు భేటీ అయిన



వీడియోను ఇరాన్ రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ సమావేశంలో ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరీబాబాది, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయీ, రాయబారి రెజా అమీరీ మొఘాదంలు పాల్గొన్నారు. ఇక పాకిస్తాన్ వైపు అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ, పలువురు అధికారులు ఉన్నారు. కాగా, ఈ వీడియోకు సంబంధించి అరాఘ్చి, మునీర్‌ను కలిశారని మాత్రమే ఇరాన్ రాయబార కార్యాలయం క్యాప్షన్ జోడించింది. చర్చలకు సంబంధించిన వివరాలను రాయబార కార్యాలయం వెల్లడించలేదు. అమెరికా -- ఇరాన్ ల మధ్య శాంతి ఒప్పందం కుదుర్చేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఏప్రిల్ 12న చర్చలు జరిగాయి. కానీ.. అవి సఫలం కాలేదు. మరోసారి తాజాగా ఏప్రిల్ 25న చర్చలు జరగనున్నాయి.

# మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత..


### సీఎం నివాసం వద్దకు ర్యాలీకి నిరసకారులు యత్నం



**ఇంఫాల్: ఏప్రిల్ 25( మహాప్రభ)**
మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎం నివాసం వద్దకు ర్యాలీ గా వెళ్లేందుకు నిరసకారులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో ఘర్షణ జరుగడంతో బాష్పవాయు ప్రయోగించారు. ఏప్రిల్ 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ దాడిలో ఇద్దరు చిన్న పిల్లలు మరణించగా, వారి తల్లి తీవ్రంగా గాయపడింది. దీంతో మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి.కాగా, శనివారం ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడానికి సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో నిరసనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు బాష్పవాయువును ప్రయోగించారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు.

# కిక్కిరిసిన కేదార్‌నాథ్..

### -3 రోజుల్లో 90 వేల మంది భక్తులు



**రుద్రప్రయాగ్: ఏప్రిల్ 25( మహాప్రభ)**
ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తారు. జ్యోతిర్లింగాన్ని దర్శించుకునేందుకు జనం ఎగబడుతున్నారు. ఆలయాన్ని ఓపెన్ చేసిన తొలి మూడు రోజుల్లోనే సుమారు 90 వేల మంది భక్తులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. దీంతో కేదారీశ్వరుడి దర్శనం ఆలస్యం అవుతున్నది. బుధవారమే కేదార్‌నాథ్ ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. రుద్రప్రయాగ్ ఎస్పీ నిహారిక తోమర్ మాట్లాడుతూ.. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నట్లు వెల్లడించారు ఏప్రిల్ 22వ తేదీన మొదటి రోజు సుమారు 38 వేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. రెండో రోజు 25 వేల మంది, మూడో రోజు 30 వేల మంది యాత్రికులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. కేదార్‌నాథ్ థామ్‌లో భద్రత కట్టుదిట్టంగా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. రాష్ట్ర పోలీసులతో కేంద్ర పారామిలిటరీ బలగాలను కూడా మోహరించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఎమర్జెన్సీ దళాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జిల్లా మెజిస్ట్రేట్ విశాల్ మిశ్రా ఆలయ పరిసరాల్లో పర్యవేక్షణ చేశారు. ట్రావెల్ అప్‌డేట్స్ గురించి పోలీసు, అడ్మినిస్ట్రేషన్ విభాగం అందించే సమాచారాన్ని మాత్రమే భక్తులు ఫాలోకావాలన్నారు.

# అస్సాంలో సెంచరీ...
# బెంగాల్‌లో డబుల్ సెంచరీ

**గౌహతి ఏప్రిల్ 25( మహాప్రభ)**
అస్సాం, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. తొలి దఫా ఎన్నికల తర్వాత బీజేపీ గ్రాఫ్ మరింత దూకుడుగా మారిందన్నారు. అస్సాం, బెంగాల్



రాష్ట్రాల్లో తమ పార్టీ అద్భుత విజయాలు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో తమ పార్టీపై సెంటిమెంట్ పెరిగిందన్నారు. ఓ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి దశ ఎన్నికలు పూర్తి అయ్యాయని, పూర్తి విశ్వాసంతో చెబుతున్నానని, తొలి దశ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ 119 సీట్లు గెలుస్తుందని, ఇక అస్సాంలో 100 సీట్లు, బెంగాల్‌లో 200 సీట్లు గెలుస్తామని బిశ్వశర్మ అన్నారు.తమిళనాడు, బెంగాల్‌లో ఏప్రిల్ 23వ తేదీన పోలింగ్ సజావుగా సాగింది. అక్కడ రీపోలింగ్‌కు ఎటువంటి ప్రతిపాదన రాలేదు. 234 స్థానాలు ఉన్న తమిళనాడులో ఒకే రోజు పోలింగ్ నిర్వహించారు. కానీ బెంగాల్‌లో రెండు దఫాలుగా నిర్వహిస్తున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో 151 స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఇక 29వ తేదీన జరిగే రెండో దశ ఎన్నికల్లో 142 స్థానాలకు పోలింగ్ జరగనున్నది.

# నార్వేలో పిల్లలకు
# సోషల్ మీడియా నిషేధం!

**ఓస్లో ఏప్రిల్ 25( మహాప్రభ)**
16 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వాడకుండా చేయడంలో ఆస్ట్రేలియా విధానాన్ని అనుసరిస్తున్న దేశాల జాబితాలో నార్వే చేరనుంది. ఈ ఏడాది చివరి నాటికి దీనిపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని ఆ దేశం శుక్రవారం పేర్కొన్నది.




'పిల్లలు పిల్లల్లాగే వారి బాల్యాన్ని గడపాలని మేం కోరుకుంటున్నాం.అందుకోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నాం' అని నార్వే ప్రధాని జొనాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆటలు, స్నేహాన్ని, రోజువారీ జీవితాన్ని అల్గారిథమ్‌లు, స్క్రీన్లు లాగేసుకోకూడదు. పిల్లల డిజిటల్ జీవితాలను రక్షించేందుకు ఇదొక ముఖ్యమైన చర్య' అని ఆయన చెప్పారు. అయితే ఏయే సోషల్ మీడియా వేదికలపై నిషేధం విధించేది ప్రభుత్వం ప్రకటించలేదు.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

మొదటి తరువాయి




కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాల్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది.

మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

## రాజస్థాన్‌తో హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో
# సన్‌రైజర్స్ గెలుపు..



మొదటి తరువాయి

లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. అభిషేక్ శర్మకు తోడయ్యాడు. దీంతో వీరిద్దరి విధ్వంసం తారా స్థాయికి చేరింది. వీరిద్దరూ పోటా పోటీగా ఫోర్లు, సిక్సర్లు కొట్టడంతో లక్ష్యం కరిగిపోతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇద్దరు ప్లేయర్లు.. హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. పవర్ ప్లే ముగిసే సరికే 89/1తో నిలిచిన సన్ రైజర్స్.. పటిష్ట స్థితిలో నిలిచింది. 24 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. ఆ తర్వాత కాసేపటికే ఔట్ అయ్యాడు. ఇషాన్ కిషన్ సైతం సరిగ్గా ఇన్నే బంతుల్లో ఫిఫ్టీ మార్క్ దాటాడు. అభిషేక్, ఇషాన్ కలిసి రెండో వికెట్‌కు 55 బంతుల్లో 132 రన్స్ జోడించి.. మ్యాచ్‌ను సన్ రైజర్స్ వైపు తిప్పారు. ఇషాన్ 31 బంతుల్లో 74 రన్స్ చేశాడు. చివర్లో హెన్రిచ్ క్లాసెన్ (29), నితీశ్ కుమార్ రెడ్డి (36) సత్తాచాటి.. మ్యాచ్ ముగించారు. దీంతో 18.3 ఓవర్లలో సన్ రైజర్స్.. 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కీలక సమయాల్లో క్యాచ్‌లు వదిలేయడం.. రాజస్థాన్‌కు విజయాన్ని దూరం చేసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. వైభవ్ సూర్యవంశీ (37 బంతుల్లో 103 రన్స్) సూపర్ బ్యాటింగ్‌తో 228/6 పరుగులు చేసింది. కానీ బౌలింగ్, ఫీల్డింగ్‌లో తేలిపోయి.. పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ విజయంతో సన్ రైజర్స్ హైదరాబాద్.. పాయింట్ల పట్టికలో మూడో ప్లేసుకు దూసుకొచ్చింది. ఆడిన 8 మ్యాచులలో ఆ జట్టు ఐదింట్లో విజయం సాధించింది. తొలి రెండో స్థానాల్లో పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ ఉన్నాయి. తాజా ఫలితంతో రాజస్థాన్ రాయల్స్ నాలుగో ప్లేసుకు పడిపోయింది.


# మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

మొదటి తరువాయి

చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ది కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

# యూఏఈ కీలక నిర్ణయం.. ఏఐతోనే 50 శాతం ప్రభుత్వ సేవలు..!

న్యూఢిల్లీ



గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కీలక నిర్ణయం తీసుకుంది. 50 శాతం ప్రభుత్వ సేవలు, కార్యకలాపాలు ఏఐతోనే నడుస్తాయని ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ వినియోగాన్ని విస్తరించనున్నట్లు వెల్లడించింది. 2028 నాటికి ఈ మార్పులు తీసుకురానున్నట్లు యూఏఈ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మఖ్తుమ్ వెల్లడించారు. ప్రపంచంలోనే ఈ స్థాయిలో కృత్రిమ మేధ ను వినియోగించే తొలి దేశంగా యూఏఈ నిలవనుంది. ఇక్కడ ఏఐ ఓ సపోర్ట్ టూల్‌గా మాత్రమే కాకుండా ఒక ఎగ్జిక్యూటివ్ పార్ట్‌నర్‌గా మారనుందని యూఏఈ ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను మెరుగుపర్చడానికి, నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ సాంకేతికతను ఉపయోగిస్తామని తెలిపారు. ఏజెంటిక్ ఏఐ అంటే.. ఇప్పటివరకూ ఉపయోగిస్తోన్న ఏఐ వ్యవస్థలు సాధారణంగా మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాయి. కానీ ఏజెంటిక్ ఏఐ అంతటితో ఆగదు. ఒక లక్ష్యం ఇస్తే.. దాన్ని సాధించడానికి అవసరమైన దశలను తానే నిర్ణయించుకుని, అవసరమైన చర్యలు తీసుకుని, పని పూర్తయ్యేవరకు ముందుకుసాగుతుంది. అంటే ఇది కేవలం 'సమాధానం చెప్పే ఏఐ' కాదు. ఇప్పటివరకూ ఏఐ ఒక సాధనంలా పనిచేసింది. మనకు అవసరం ఉంటే ఉపయోగించుకునేలా ఉండేది. కానీ ఇప్పుడు ఏజెంటిక్ ఏఐ మనతో కలిసి పనిచేసే సహచరుడిలా మారుతున్నది. ఇది అవసరాన్ని అర్థం చేసుకుని, అనేక దశల్లో పనిచేసి, కొంతవరకు నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటోంది. కాగా ఇది చిన్న మార్పు కాదని, సహాయక టెక్నాలజీ నుంచి సహకార టెక్నాలజీకి ప్రయాణమని టెక్ నిపుణులు చెబుతున్నారు.

# నార్వేలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!

ఓస్లో:
16 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వాడకుండా చేయడంలో ఆస్ట్రేలియా విధానాన్ని అనుసరిస్తున్న దేశాల జాబితాలో నార్వే చేరనుంది. ఈ ఏడాది చివరి నాటికి దీనిపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని ఆ దేశం శుక్రవారం పేర్కొన్నది. 'పిల్లలు పిల్లల్లాగే వారి బాల్యాన్ని గడపాలని మేం కోరుకుంటున్నాం. అందుకోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నాం' అని నార్వే ప్రధాని జొనాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆటలు, స్నేహాన్ని, రోజువారీ జీవితాన్ని అల్గారిథమ్‌లు, స్క్రీన్లు లాగేసుకోకూడదు. పిల్లల డిజిటల్ జీవితాలను రక్షించేందుకు ఇదొక ముఖ్యమైన చర్య' అని ఆయన చెప్పారు. అయితే ఏయే సోషల్ మీడియా వేదికలపై నిషేధం విధించేది ప్రభుత్వం ప్రకటించలేదు

# ప్రధాని నరేంద్రమోదీ
## తెలంగాణ పర్యటన ఖరారు

మొదటి తరువాయి

ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# సంపన్నుల.. ఇండియా

మొదటి తరువాయి

అంచనాల్ని వ్యక్తం చేస్తోంది.. నైట్ ఫ్రాంక్ అధ్యయనం. భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం భారత్‌లో 207 మంది బిలియనీర్లు ఉంటే.. 2031 నాటికి అంటే మరో ఐదేళ్లకు 51 శాతం పెరిగి 313కు చేరుకుంటుందని నైట్ ఫ్రాంక్ తన తాజా అధ్యయనంలో అంచనా వేసింది. అంతేకాదు అత్యంత ధనవంతులు (అల్ట్రా హెచ్ ఎన్ ఐ లు) 19,877 ఉంటే.. ఐదేళ్లలో వీరి సంఖ్య 25,217కు పెరుగుతుందనే అంచనాలను వెల్లడించింది.

**దేశంలో ధనవంతుల సంఖ్య భారీగా..**

ఇక్కడే ఒక డౌట్ రావొచ్చు. ఇంతకూ బిలియనీర్లను ఎలా లెక్కిస్తారు? అని. బిలియన్ డాలర్లు అంతకు మించిన సంపద ఉన్న వారిని బిలియనీర్లుగా చెబుతారు. అదే 30 మిలియన్ డాలర్లు.. అంతకు మించిన ఆస్తులు ఉన్న వారిని అల్ట్రా హెచ్ ఎన్ ఐ లు (అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిద్యువల్స్) సరళంగా తెలుగులో వాడుక భాషలో చెప్పాలంటే.. అత్యంత ధనవంతులుగా వీరిని చెప్పవచ్చు. బిలియన్ డాలర్లు అంటే మన రూపాయల్లో రూ. 9,425 కోట్లు. ఇటీవల కాలంలో డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ మొత్తంలో మార్పు వచ్చింది. ఇక.. అత్యంత ధనవంతులుగా పేర్కొనే 30 మిలియన్ డాలర్లను మన రూపాయల్లో చెబితే రూ. 282 కోట్లుగా చెబుతారు. మన దేశంలో అత్యంత ధనవంతులు భారీగా ఉండటం తెలిసిందే.

**పెరుగుతున్న సంపద క్రియేషన్**

నైట్ ఫ్రాంక్ తన 20వ ఎడిషన్ ది వెల్త్ రిపోర్టు 2026లో ఆసక్తికర అంశాల్ని వెల్లడించింది. అంతర్జాతీయంగా.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నా.. వడ్డీ రేట్లు పెరుగుతున్నా.. అసమాన ఆర్థిక పరిస్థితులపై ఆందోళన నెలకొన్నప్పటికీ సంపద క్రియేషన్ అంతకంతకూ పెరుగుతున్నట్లు వెల్లడించింది. మన దేశానికి వస్తే టెక్నాలజీ.. ఇండస్ట్రియల్.. క్యాపిటల్ మార్కెట్ రంగాల్లో అసాధారణ స్థాయిలో సంపద క్రియేట్ అవుతున్నట్లు వెల్లడించింది.

**మూడో స్థానంలో భారత్**

దేశంలో అత్యంత సంపన్నులున్న మహానగరంగా ముంబయి నిలిచింది. అత్యంత ధనవంతుల జనాభా పరంగా భారత్ ప్రపంచంలోనే ఆరో స్థానంలో నిలవటం గమనార్హం. ఇక.. బిలియనీర్ల విషయానికి వస్తే గడిచిన ఐదేళ్లలో 58 శాతం పెరిగినట్లు వెల్లడించింది. ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. అమెరికాలో 914 మంది ఉంటే.. చైనాలో 485 మంది ఉన్నారని.. భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు రిపోర్టు వెల్లడించింది. భారత్ తనను తాను మార్చుకుంటున్న విషయం రక్షణ విదేశాంగ రంగంలోనే కాదు.. సంపదలోనూ ఉందన్న విషయాన్ని తాజా రిపోర్టు వెల్లడించి

# ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

మొదటి తరువాయి

జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

# ఏరో హబ్‌గా.. తెలంగాణ

మొదటి తరువాయి

ఈ రంగంలో పెట్టుబడి పెట్టే సంస్థలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే విమానయాన రంగానికి సంబంధించిన పలు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. యువతలో సాంకేతిక స్కిల్స్ పెంచేందుకు ఆనంద్ మహీంద్రా బోర్డు ఛైర్మన్‌గా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వెల్లడించారు.

టాటా గ్రూప్ సహకారంతో.. ఏరోస్పేస్ విభాగంలో కూడా స్కిల్ యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఏరోస్పేస్ రంగానికి కావాల్సిన మానవ వనరులను యూనివర్సిటీ ద్వారా అందిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. స్కిల్స్‌కు సంబంధించిన అన్ని విభాగాలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు. ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీని అద్భుతంగా కొనసాగుతున్నదని వెల్లడించారు. మల్లేపల్లి ఏటీసీ సెంటర్‌ను సందర్శించాలని స్కై రూట్ నిర్వాహకులను కోరారు. అలాగే ఐటీఐలను టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. సిలబస్ కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా మారుస్తున్నామన్నారు. విద్యా ప్రమాణాలతో పాటు మౌలిక సదుపాయాలు పెంచబోతున్నామన్నారు. అలాగే.. ప్రతి విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ప్రభుత్వం ఖర్చు పెడుతోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## ఒరిజినల్ ఎప్పటికీ
# ఒరిజినలే!

మొదటి తరువాయి

తామే అసలైన పార్టీ అని బీఆర్ఎస్ ఈ పోస్టు ద్వారా పరోక్షంగా స్పష్టం చేసింది. తమ పార్టీ బ్రాండ్‌కే ప్రజల్లో ఆదరణ ఉంటుందని, కొత్తగా వచ్చిన పార్టీకి కాదని చెప్పకనే చెప్పింది. రాష్ట్రంలో అసలైన తెలంగాణ వాద పార్టీ తమదేనని చాటుకునే ప్రయత్నం చేసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. దీంతో టీఆర్ఎస్ పేరు చుట్టూ తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.


# కవిత పార్టీతో ఒరిగేదేమి లేదు

మొదటి తరువాయి

పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

## మే 5నుంచి
# బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

మొదటి తరువాయి



పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

# సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత !




కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి ష్యాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు.తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# దేవరకొండ పోలీస్ స్టేషన్లో పోలీసులపేరుతో దళారుల దందా కలకలం




**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 25(మహాప్రభ )**
నల్గొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోలు గ్రామంలో పోలీసులపేరుతో దళారులు సాగిస్తున్న వసూళ్ల దందాపర్వం తీవ్ర చర్చనీయంగా మారిందని చెప్పొచ్చు. తాటికోలు గ్రామానికి చెందిన జూలూరు నగేష్ భార్య రాధిక ల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరిస్తామని నమ్మ పలికి బాధితుడు నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా విల్లులోకి వచ్చింది.

**అసలు జరిగిన కథ :** భార్యాభర్తల మధ్య జరుగుతున్న గొడవలు పరిష్కరించే క్రమంలో గ్రామ పెద్దగా చెప్పుకునే జూలూరు రేణు గౌడ్ మధ్యవర్తిత్వం వహించారు. ఈ క్రమంలో పోలీసు అధికారికీ డబ్బులు ఇవ్వాలని, అప్పుడే కేసు సద్విని అడుగుతుందని నమ్మబలికిన నగేష్ వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.

ఆరోపణలతో పోలీసు అధికారుల పేర్లు చెప్పి దుర్వినియోగం చేస్తున్నారని, వినికిడి, పోలీసు అధికారుల ప్రమేయం ఉందో లేదో తెలియదు కానీ, వారి పేరుఅడ్డం పెట్టుకొని గ్రామస్తుల మధ్య పంచాయతీలో దళారులు చక్రం తిప్పుతున్నారని,స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తన వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితుడు జూలూరు నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై బాధితుడు స్వయంగా సిఐని కలిసి ఫిర్యాదు చేయగా పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

**విచారణ చేసి నిజాలు రాబట్టుతాము:**
నిజంగానే ఈ దందాలో పోలీసుల పాత్ర ఉందా?లేక దళారులు అమాయక ప్రజలను భయపెట్టి పోలీసుల పేరుతో మోసం చేసి జేబులు నింపుకుంటున్నారా?అన్న కోణంలో విచారణ జరిపిస్తామని, గ్రామాల్లో ఇలాంటి మధ్య వర్తు ల మోసాలకు గురి కావద్దని నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఉన్నతాధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

# మియాపూర్‌లో సేవా స్ఫూర్తికి నూతన దిశ







**-యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**
**- ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహణ**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (మహాప్రభ )**
మండుతున్న వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఈసారి మరింత విస్తృతంగా మియాపూర్ మెయిన్ రోడ్డులోని హేమదుర్గా మాత ఆలయం సమీపంలో ఏర్పాటు చేశారు. ప్రజలకు ఉచితంగా తాగునీరు, చల్లని మజ్జిగను అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. ట్రస్ట్ చేస్తున్న సేవలను వారు అభినందిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ అతిథులను శాలువాలతో సన్మానించారు. అదే ప్రాంగణంలో శుభకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మియాపూర్ డివిజన్‌కు చెందిన వందలాది మంది ప్రజలు ఈ క్యాంపులో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ విధమైన సేవలు ఎంతో ఉపయోగకరమని అతిథులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. చలివేంద్రాలు, ఉచిత తాగునీరు, విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధాశ్రమాలు--అనాథాశ్రమాల్లో ఆహార పంపిణీ, వికలాంగులకు సహాయం, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, యువతకు క్రీడా ప్రోత్సాహం వంటి అనేక సేవలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.

ట్రస్ట్‌కు సేవా రత్న నేషనల్ అవార్డు (GHPU), గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అవార్డు వంటి గుర్తింపులు లభించాయని తెలిపారు. "ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు, యువత, మహిళలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మియాపూర్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి.

## రైతుల కోసం ఎండను లెక్కచేయని ఎమ్మెల్యే



**ఎలిగేడు, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
తీవ్ర ఎండను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గ్రామాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, ఎలాంటి కోతలు లేకుండా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, అధికారులు తక్షణమే ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నారని గ్రామాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్దండలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**వెల్దండ, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
మహాత్మా గాంధీ కాలనీలో నాలుగు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్, డిసిసి ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి పాల్గొన్నారు.తరువాత రాఘాయపల్లి గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం, గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల ఎంపీడీవో కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలర్ సత్తన్నకు తెలంగాణ ఉద్యమ సేవారత్న అవార్డు



**కరీంనగర్, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
కరీంనగర్ పట్టణానికి చెందిన కలర్ సత్తన్నకు హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా తెలంగాణ ఉద్యమ సేవారత్న అవార్డు అందజేశారు. హెచ్ ఆర్ పి ఎస్ కల్చరల్ ప్రోగ్రామ్స్ మరియు ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.అదే కార్యక్రమంలో కలర్ సత్తన్నకు షార్ట్ ఫిలిం నవ్వుల రారాజు అవార్డును కూడా అందజేశారు. ముఖ్య అతిథి ఉప్పల్ శ్రీనివాస్ గుప్త చేత అవార్డులు ప్రదానం చేయబడ్డాయి.ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త, హెచ్ ఆర్ పి ఎస్ కార్యవర్గ సభ్యులు, కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## కవిత బహిరంగ సభకు దేవరకొండ

# నుండి పోటెత్తిన జనసందోహం

**దేవరకొండ ( డివిజన్) 25ఏప్రిల్ మహాప్రభ:**
తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కవిత బహిరంగ సభకు మద్దతుగా దేవరకొండ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 600 మంది కార్యకర్తలు, మద్దతుదారులు 10 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి నాయకులు లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ, మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. గత మరియు ప్రస్తుత



ప్రభుత్వాలు తమ మేనిఫెస్టోలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. మా పార్టీ మేనిఫెస్టో అందరికీ న్యాయబద్ధంగా ఉంటుందని, భవిష్యత్తులో అధికారంలోకి వస్తామన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవితకు రాజకీయంగా అపారమైన అనుభవం ఉందని, గత పాలకులకు భిన్నంగా ఆమె సుపరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కవిత తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని, రాజకీయాల్లో ఆమె సరికొత్త చరిత్ర సృష్టిస్తారని మల్లయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి జాగృతి నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొంపల్లిలో వైభవంగా గ్రామదేవతల

# విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం

**-గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.**

**-మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి..**

**మెదక్ జిల్లా -25ఏప్రిల్ (మహాప్రభ )**
పాపన్నపేట్ మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని గ్రామదేవతలు శ్రీ దుర్గాదేవి, పెద్దమ్మ తల్లి,గంగమ్మ దేవి, భూలక్ష్మి దేవి, నవగ్రహ, పోచమ్మ దేవి, నల్లపోచమ్మ దేవి, కాళికా దేవి, ఎల్లమ్మదేవి, లింగామయ్య కాటమయ్య దేవతల విగ్రహాల త్రయాహీనక యాగ ప్రతిష్ఠాపన పూజలు, హోమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు



సుభిక్షంగా, శాంతి సమృద్ధులతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంప్రదాయాలు, ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని, గ్రామదేవతల పూజలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కొంపల్లి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవార్ల కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుకంటి పాపయ్య ఉప సర్పంచ్ పెంటయ్య,పాపన్నపేటమండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు తిరుపతి రెడ్డి,సోములు, వెంకటేశం,అంథోని బద్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజక అభివృద్ధిపై

# ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంయుక్త సమీక్ష

**కామారెడ్డి ఏప్రిల్ 25 (మహాప్రభ):**
కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాట్లాడుతూ "రైతే రాజు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలి" అని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ కి సూచించారు. "ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలి. 'బడిబాట' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి" అని పిలుపునిచ్చారు.






గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలి" అని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి చేరేలా చూడాలి" అని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తే కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**

**ఇబ్రహింపట్నం ,ఏప్రిల్ 25 (మహాప్రభ):**
కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం అవుతాయని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త 9,10 వార్డుల్లో సిసి రోడ్డు పనులను సర్పంచ్



ముచ్చర్ల సుగుణ సంపత్ , ఉపసర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య ,స్థానిక వార్డు సభ్యులు ఆలంపల్లి మహేష్ ,కలకొండ పద్మ బీరప్ప , వంగూరి మనోహర జంగయ్య , అండేకార్ అనిల్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారిగా తాండ్ర రవీందర్

**ఇబ్రహింపట్నం ఏప్రిల్ 25 (మహాప్రభ):**
బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారిగా యాచారం మండల బీజేపీ మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో యాచారం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేశారు. బీజేపీ పార్టీ లో తనదైన ముద్ర వేసుకున్న తాండ్ర రవీందర్ కు బీజేపీ ఎస్సి మోర్చా



రాష్ట్ర కోశాధికారిగా నియమించినట్లు రవీందర్ తెలిపారు. తనపై నమ్మకంతో ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారిగా పదవిని అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాచారం మండలం లోని పలువురు బీజేపీ నేతలు రవీందర్ కు హార్దిక శుభాకాంక్షలు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుడు శంకర్ గౌడ్ కు బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళి.




**దేవరకొండ ఏప్రిల్ 25( మహాప్రభ)**
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల కోసం బలిదానమైన వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలు ఆత్మకు శాంతి చేకూరాలని ఆర్టీసీ కార్మికులతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఐక్యంగా ప్రభుత్వంపై కార్మికులందరూ ఐక్యంగా పోరాడి ప్రజాసంఘాల మద్దతు డిమాండ్లను సాధించుకున్నందుకు ఐక్య పోరాట ఫలితాలు అన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాటం చేస్తే సాధించలేనిది లేదన్నారు. ప్రభుత్వం శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ప్రతి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యమకారుల క్రింద ఆయన చిత్రపటాన్ని ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, రంజాన్ బేక్ , పున్న బిక్షమయ్య, జేఏసీ వైస్ చైర్మన్ ఒరుగంటి రమేష్ గౌడ్, గడ్డం రాజేందర్ గౌడ్, ఆర్ నందు, డిఎస్ రెడ్డి, కే ఎస్ రెడ్డి, ఎం జె ఖాన్, మణిపాల్, నిఖిల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటన





**నర్సాపూర్ ఏప్రిల్ 25 (మహా ప్రభ):**
నర్సాపూర్ నియోజకవర్గంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటనలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి మాత కనక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 5వ మరియు 6వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. తదుపరి నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నగర అభివృద్ధి పథకం కింద రూ. 15 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక నర్సాపూర్ లోని శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎమ్మెల్యే వాకటి సునీత లక్ష్మారెడ్డి, అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినీ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గోలి అంజన్ రెడ్డి

# మృతి బాధాకరం

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ (డివిజన్) 25ఏప్రిల్ మహా ప్రభ**
హైదరాబాద్ వాస్తవ్యుడు చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి గారి బావ గొలి అంజన్ రెడ్డి గారి మృతి బాధాకరం అని



బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గొలి అంజన్ రెడ్డి ధశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డిఎచీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి ఎమ్మెల్యేపై కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఘాటు విమర్శలు

**-"10 ఏళ్లలో అభివృద్ధి శూన్యం...**
**-ఒక్క ప్రాజెక్టు చూపించు" అంటూ సవాల్**

**కూకట్పల్లి, ఏప్రిల్ 24:(మహా ప్రభ)**
కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్ర విమర్శలు చేశారు. కూకట్పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత పదేళ్లలో ఎమ్మెల్యే చెప్పుకునే స్థాయి అభివృద్ధి ఏదీ జరగలేదని ఆరోపించారు. కూకట్పల్లిలో 90 శాతం అభివృద్ధి జరిగిందని చెప్పిన ఎమ్మెల్యే ప్రజలకు కనిపించే ఒక్క ప్రధాన ప్రాజెక్టును చూపించాలని ఆయన సవాల్ విసిరారు. చిరు వ్యాపారులపై



ఇప్పుడు ప్రేమ చూపిస్తున్నారని చెబుతున్నప్పటికీ, తమ హయాంలో చిన్న వ్యాపారులను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని, వివిధ స్థాయిలలో నాయకత్వానికి అవకాశాలు కల్పిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. కూకట్పల్లి డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.2.5 కోట్ల నిధులు సమీకరించామని, విద్యా మరియు క్రీడా అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. మూసాపేట్ జంక్షన్ ఫ్లైఓవర్, జేఎన్టీయూ స్కైవాక్ పనులు కొనసాగుతున్నాయని పేర్కొంటూ, అక్రమ నిర్మాణాలు మరియు మార్కెట్ వ్యవహారాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోపాల్‌నగర్‌లో పార్కు కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శిస్తూ, తమ హయాంలో హైడ్రా ద్వారా పార్కు నిర్మాణం చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను లక్ష్యంగా చేస్తే సహించబోమని హెచ్చరించారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-మెదక్ మైనం పల్లి ఎమ్మెల్యే రోహిత్ రావు**

**మెదక్ జిల్లా -25ఏప్రిల్(మహాప్రభ,)**
రైతులు పండించిన పంట చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట,కొత్తపల్లి, కుర్తివాడ,నాగసాన్ పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామనివెల్లడించారు.ప్రతి రైతు ధైర్యంగా



ఉండాలన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.ఇది ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కొంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని,పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు.ఆయన వెంట పాపన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్,ఏసు,శ్రీధర్, పాపయ్య, పాపన్నపేట ఉప సర్పంచ్ నాయకులు మల్లప్ప,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్,నరేందర్గౌడ్, మురళి,ముషెట్టి కిష్టయ్య,ధోసని సంగమేష్, కుర్తివాడ ప్రసాద్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, ఎండి.గౌస్,ఎండీ.ఖలీం, బుక్కషాదుల్లా,సతీష్,నాని, రాజశేఖర్ తో పాటు పాపన్నపేట ఉప సర్పంచ్ ఎండీ.సద్దాం హుస్సేన్,డ్వాక్రా గ్రూపు వీఓఏ అధ్యక్షురాలు వెంకటమ్మ,ఆయా గ్రామాల కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027లో కొత్త అవకాశం 26 నుంచి స్వీయ గణన ప్రారంభం



**కామారెడ్డి ఏప్రిల్ 25 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లాలో జనగణన--2027 కార్యక్రమానికి సంబంధించి స్వీయ గణనకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందని, జిల్లా కలెక్టర్ మరియు ప్రధాన గణన అధికారి ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్‌లో ప్రతి కుటుంబం తమ గృహ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. మొబైల్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చన్నారు.స్వీయ గణన పూర్తయ్యాక ప్రత్యేక గుర్తింపు సంఖ్య లభిస్తుందని, ఆ సంఖ్యను ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. అవసరమైతే నమోదు చేసిన వివరాలను సవరించుకునే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. దేశం, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలకు జనగణన కీలకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం బాధ్యతగా సరైన వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రజలందరూ స్వీయ గణనలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**ముఖ్య తేదీలు;**
**స్వీయ గణన:** ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు
గృహ లెక్కింపు (హెచ్ఎల్ఓ): మే 11 నుంచి జూన్ 9 వరకు
జనగణన కార్యక్రమంలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.


# వివాహానికి ఆర్థిక సాయం



**శివంపేట, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
చిన్న గొట్టిముకుల గ్రామానికి చెందిన షేక్ ఖలీల్ కూతురు వివాహానికి శివంపేట్ మండల సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ నగదును వారి అనుచరులు షేక్ ఖలీల్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్కంపేట వీరస్వామి, సయ్యద్ ఎత్తేశం, షేక్ గఫూర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ బన్న విగ్రహా ఏర్పాలు కు పిలుపు అందరూ పాల్గోనాలి : ఇరుగుదిండ్ల క్రిష్ణ






**దేవరకొండ ఏప్రిల్25 ( మహా ప్రభ)**
నల్గొండ జిల్లా దేవరకొండలో వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి దేవరకొండ మున్సిపాలిటీలో పర్మిషన్ తీసుకున్నాము ఓ డ్డేర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇరుగదిండ్ల క్రిష్ణ తెలిపారు.నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శిలు కుల పెద్దలు యువకులు ఈనెల 29 తారీకు బుధవారం రోజున దేవరకొండ కోదండ రామాలయానికి అందరూ తప్పకుండా రావాల్సిందిగా పిలుపునిచ్చారు . యొక్కసమావేశం ఎందుకంటే వడ్డెర ఓ బబన్నవిగ్రహం పెట్టడానికి పర్మిషన్ వచ్చింది ఎలా చేయాలి? ఏ విధంగా చేయాలి అనే ఆలోచనలు చేసి ఒక కమిటీ ఏర్పాటు చేసి మన రాష్ట్ర అధ్యక్షులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గౌరవ రాష్ట్ర అధ్యక్షులు పీట్ల మల్లేష్ రాష్ట్ర కమిటీ లో ఉన్న ముఖ్యలను అదే రోజు హైదరాబాద్ కు పోయి కలిసి రావాలి తెలిపారు

# అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ...



**నర్సాపూర్,ఏప్రిల్ 25 (మహాప్రభ):**
నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటనలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు మంత్రి వివేక్, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, కలెక్టర్ ప్రతిమా సింగ్ చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణీ, బాలింతలు, చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయుటకు ఉపయోగపడనున్నాయి. అదేవిధంగా చైల్డ్ హెల్త్ లైన్ 1098 వాల్ పోస్టర్ ప్రదర్శించారు. చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ వంటి సమస్యల పై 60 నిమిషాల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పొలిటికల్ వార్....




**నర్సాపూర్,ఏప్రిల్ 25 (మహాప్రభ):**
నర్సాపూర్ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకుంది. కాంగ్రెస్ హామీలపై ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి నిలదీశారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందంటూ ప్రశ్నించారు. దీంతో కేసిఆర్ వేల కోట్ల రూపాయలు అప్పు చేశారంటూ మంత్రి వివేక్ బదులిచ్చారు. ఆర్టీసి కార్మికుల సమ్యకు కూడా గత ప్రభుత్వం కేసిఆర్ చేసిన నిర్వాహకమే కారణమని మంత్రి వివేక్ అనడంతో సునీత లక్ష్మా రెడ్డితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలంతా సీరియస్ అయ్యారు. స్టేజ్ పైనే మంత్రి వివేక్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి గొడవకు దిగారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. రెండు పార్టీల నేతలను అదుపు చేయలేక పోలీసులు ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమం ముగిసిన గంట తర్వాత కూడా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.


# శ్రీ చాముండేశ్వరి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం





**నర్సాపూర్,ఏప్రిల్ 25 (మహాప్రభ):**
నర్సాపూర్ నియోజకవర్గం చిలిప్ చెడు మండలం చిట్కుల్ గ్రామంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ చాముండేశ్వరి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం నర్సాపూర్ మండలం రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలకు హాజరై భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం గండివేట్ గ్రామంలో



**గాంధారి, ఏప్రిల్ 25 (మహా ప్రభ)**
ఎమ్మెల్యే మదన్ మోహన్ సహాయంతో గాంధారి మండలం గండివేట్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారి పరమేశ్ ప్రారంభించారు. రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడి, గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష సంతోష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# చండి గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**శివంపేట, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
చండి గ్రామానికి చెందిన మియ్యడి పోచమ్మ కూతురు మానసకు, రాజ్యం నాగమణి కూతురు రాణికి, అలాగే నర్సింగ్ శోభ కూతురు సుమలతలకు మంజూరైన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ చారి, నర్సింగ్ నాగులు, బానూరి సతీష్ గౌడ్, మియ్యడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐఖ్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా అమర్ నాధ్



**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (మహాప్రభ):**
ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐఖ్యవేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గాజర్ల అమర్ నాధ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య నియామక పత్రాన్ని అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అమర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## బిజినెస్

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయి?

**-తులం ధర ఎంత?**

దేశంలో బంగారం, వెండి ధరలలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతున్నాయి. అయితే నిన్న తులం బంగారం ధర రూ. 1,52,950 ఉండగా ఉంది. ఇక నిన్నటితో పోలిస్తే ఈ రోజు మాత్రం అంటే ఏప్రిల్ 25న పెరుగుదల చూడవచ్చు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద ట్రేడవుతోంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల వివరాలు:

హైదరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

విజయవాడ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22



క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

ఢిల్లీ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,200 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,360 వద్ద కొనసాగుతోంది.

ముంబై -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరు– 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

కోల్‌కతా -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

వెండి ధరలు

హైదరాబాద్ -- కిలో వెండి ధర రూ.2,64,900

విజయవాడ -- కిలో వెండి ధర రూ.2,64,900

ఢిల్లీ -- కిలో వెండి ధర రూ.2,59,800

ముంబై -కిలో వెండి ధర రూ.2,59,800

చెన్నై -- కిలో వెండి ధర రూ.2,64,900

# గేమర్స్, యువత కోసం జియో న్యూ ప్లాన్.. ధర ఎంతంటే..!





ప్రముఖ టెలికామ్ సంస్థ రిలయన్స్ జియో .గేమర్స్‌ను, యువతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 'జియో యూత్ అండ్ గేమింగ్ ప్లాన్ ' పేరుతో వచ్చిన ఈ ప్లాన్ ధరను రూ.459 గా నిర్ణయించింది. డేటాతోపాటు గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా ఈ ప్లాన్‌లో అందిస్తున్నారు. ప్లాన్ వివరాల్లోకి వెళ్తే.. రూ.459 రీచార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ సమయంలో వినియోగదారులకు మొత్తం 61 జీబీ హైస్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది.రోజుకు 2 జీబీ చొప్పున 56 జీబీ డేటాతో పాటు.. అదనంగా మరో 5 జీబీ డేటా కూడా అందిస్తారు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా జియో గేమ్స్, క్లౌడ్ గేమింగ్ యాక్సెస్‌ను మై జియో యాప్‌లో పొందవచ్చు. వీటితోపాటు మూడు నెలలపాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, స్నాప్‌చాట్ం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తాయి. ముఖ్యంగా సుమారు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో యాక్సెస్‌ను 18 నెలలపాటు ఉచితంగా అందిస్తుండటం ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణగా చెప్పవచ్చు.గేమింగ్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను ఒకేచోట అందించడం ద్వారా యువత సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని జియో భావిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు మై జియో యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్లాన్‌ను రీచార్జ్ చేసుకునే అవకాశం ఉన్నది.

# జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌లో తగ్గిన ఏడీపీ వాటా

**న్యూఢిల్లీ**

ఫ్రాన్స్‌నకు చెందిన ఏడీపీ..జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌లో తన వాటాను తగ్గించుకున్నది. 7.3 శాతం వాటాను రూ.10,100 కోట్లకు జీఎమ్మార్ ప్రమోటర్ గ్రూపునకు విక్రయించింది. దీంతో జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్‌లో ఏడీపీ వాటా 32.3 శాతం నుంచి 25 శాతానికి తగ్గనున్నది. ప్రస్తుతం జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్..ఢిల్లీ, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లతోపాటు పలు విమానాశ్రయాలను నిర్వహిస్తున్నది.ఎయిర్‌పోర్ట్ విభాగంలో తనకున్న వాటాలో 7.3 శాతం వాటాను ప్రమోటర్ గ్రూపునకు విక్రయించినట్టు ఫ్రెంచ్ గ్రూపు తాజాగా వెల్లడించింది. పూర్తిగా నగదు రూపంలో జరిగిన ఈ ఒప్పందం 924




మిలియన్ల యూరోలని పేర్కొంది. ప్రస్తుత ఎక్స్ఛేంజ్ రేటు ప్రకారం 1.08 బిలియన్ డాలర్లు లేదా రూ.10,100 కోట్లకు పైమాటే. ఈ ఒప్పందంపై జీఎమ్మార్ వర్గాలు స్పందించడానికి నిరాకరించారు. జీఏఎల్‌లో జీఎమ్మార్ ప్రమోటర్లు 34.9 శాతం వాటా కలిగివుండగా, ఈ కొనుగోలు తర్వాత ఈ వాటా 42.2 శాతానికి పెరుగనున్నది.

## స్పోర్ట్స్

# ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్ కింగ్స్

**-ఢిల్లీతో మ్యాచ్‌లో 265 రన్స్ ఛేజ్ చేసి విజయం**
**-ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ శతకం వృథా**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు చరిత్ర సృష్టించింది. లీగ్ చరిత్రలోనే అత్యధికంగా 265 పరుగులు లక్ష్యాన్ని విజయవంతంగా ఛేజ్ చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచులో మరో ఏడు బంతులు మిగిలి ఉండగానే.. మ్యాచ్ ముగించి ఔరా అనిపించింది. ప్రభ్ సిమ్రాన్ సింగ్ (76), శ్రేయస్ అయ్యర్ (61). ప్రియాన్ష్ ఆర్యా (43) పంజాబ్ విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో కేఎల్ రాహుల్ 67 బంతుల్లో 152 పరుగులు స్కోరు చేశాడు. భారీ స్కోరు చేయడంతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయంపై ధీమాగానే ఉంది.ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్.. ఆది నుంచి ఎటాకింగ్ గేమ్ ఆడింది.





ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్లు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లకు చుక్కలు చూపించారు. ఫోర్లు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. దీంతో పవర్ ప్లే ముగిసే సరికే పంజాబ్ కింగ్స్ స్కోరు.. 116/0గా ఉంది. దీంతో పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ముఖ్యంగా ప్రభ్ సిమ్రాన్ సింగ్ 26 బంతుల్లో 76 పరుగులు చేసి.. కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ప్రియాన్ష్ ఆర్యా 17 బంతుల్లో 43 రన్స్ స్కోరు చేశాడు.చివర్లో వికెట్లు పడటంతో పంజాబ్ కింగ్స్.. ఒత్తిడిలో పడేలా కనిపించింది. కానీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చివరి వరకూ నిలబడి జట్టుకు విజయాన్ని అందించాడు. 36 బంతుల్లో 71 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో 265 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్.. కేవలం 18.5 ఓవర్లలోనూ పూర్తి చేసింది. ఐపీఎల్‌లోనే కాదు.. ప్రపంచ క్రికెట్‌లో టీ20ల్లో అత్యధిక సక్సెస్‌ఫుల్ రన్ ఛేజ్ రికార్డు క్రియేట్ చేసింది. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్.. టోర్నీలో ఆరో విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని జట్టు పంజాబ్ కింగ్స్ మాత్రమే.

# ఐపీఎల్‌లో వైభవ్ తుఫాన్.. ఈసారి 36 బంతుల్లోనే సెంచరీ..!

భారత క్రికెట్‌లో శరవేగంగా దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటకు రికార్డులు బద్దలవుతున్నాయి. ఈ ఏడాది అండర్-19 వరల్డ్‌కప్‌లో భారీ శతకంతో టీమిండియాను గెలిపించిన వైభవ్.. ఐపీఎల్‌లో రెండో శతకం బాదేశాడు. పంతొమ్మిదో సీజన్‌లో బుమ్రా, సిరాజ్, కమిన్స్ లాంటి తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు 36 బంతుల్లో వంద కొట్టేశాడు. జైపూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఐపీఎల్‌లో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు.జూనియర్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ స్టార్‌గా అవతరించాడు. నిరుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ 35 బంతుల్లో సెంచరీతో చరిత్ర సృష్టించిన ఈ 15 ఏళ్ల కుర్రాడు ఈసారి సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లోనే వందతో చెలరేగాడు. తద్వారా ఐపీఎల్‌లో మూడో, రెండో వేగవంతమైన శతకాలు తన పేరిట రాసుకున్నాడీ బుడ్డోడు.

**తొలి ఓవర్ నుంచే**

ప్రఫుల్ హింగే వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే పూనకాలు వచ్చినట్టు నాలుగు సిక్సర్లతో తన ఉద్దేశం చాటిన వైభవ్.. 15 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. హాఫ్ సెంచరీ తర్వాతా అదే జోరు



కొనసాగించి మరో 21 బంతుల్లో సెంచరీ అందుకున్నాడీ హిట్టర్. షకీబ్ హుస్సేన్ ఓవర్లో 6, 4 ,6తో ఐపీఎల్‌లో రెండో శతకం తన పేరటి రాసుకున్నాడీ కుర్ర సంచలనం.


అతడి ఊపు చూస్తే క్రిస్ గేల్ రికార్డు (175 రన్స్) అధిగమిస్తాడా అనిపించింది. కానీ, సెంచరీ తర్వాతి బంతికే స్కూప్ షాట్ ఆడబోయి ఎల్బీగా ఔటయ్యాడు. వైభవ్ వికెట్ దక్కడంతో సన్‌రైజర్స్ బౌలర్లు హమ్మయ్య బతికిపోయాం అని ఊపిరి పీల్చుకున్నారు.

**ఫాస్టెస్ట్ సెంచరీ వీళ్లదే..**

1. క్రిస్ గేల్ (ఆర్సీబీ)- పుణేరి వారియర్స్‌పై 30 బంతుల్లో (2013లో)
2. వైభవ్ సూర్యవంశీ(రాజస్థాన్ రాయల్స్) -- 35 బంతుల్లో, గుజరాత్ టైటాన్స్‌పై(2025లో)
3. వైభవ్ సూర్యవంశీ(రాజస్థాన్ రాయల్స్) -- 36 బంతుల్లో, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై(2026లో)
4. యూసుఫ్ పఠాన్ (రాజస్థాన్ రాయల్స్) -- 37 బంతుల్లో, ముంబై ఇండియన్స్‌పై(2010లో)
5. ప్రియాన్ష్ ఆర్య(పంజాబ్ కింగ్స్) -- 38 బంతుల్లో, చెన్నై సూపర్ కింగ్స్‌పై(2025లో)
6. డేవిడ్ మిల్లర్ (కింగ్స్ లెవన్ పంజాబ్) -- 38 బంతుల్లో, ఆర్సీబీపై(2013లో)

# క్యాచ్ పట్టబోయి పల్టీ కొట్టిన పేసర్..

**అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలింపు..!**




పంతొమ్మిదో సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ సీనియర్ పేసర్ లుంగి ఎంగిడి అనూహ్యంగా మైదానం వీడాడు. శనివారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఫీల్డింగ్ సమయంలో క్యాచ్ అందుకోబోయి పల్టీ కొట్టిన ఎంగిడి బాధతో విలవిలలాడాడు. పరుగన వచ్చిన ఫిజియో అతడిని పరీక్షించాడు. కానీ, ఎంగిడి ఏమీ స్పందించకపోవడంతో వెంటనే అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఐపీఎల్ చరిత్రలో మైదానంలోకి అంబులెన్స్ వచ్చి, ఒక ఆటగాడిని తీసుకెళ్లడం ఇదే తొలిసారి. దాంతో, ఎంగిడి ఆరోగ్యంపై ఢిల్లీ శిబిరంలో ఆందోళన నెలకొంది.ఓపెనర్ కేఎల్ రాహుల్(152 నాటౌట్) భారీ శతకం, నితీశ్ రానా(91) అర్ధ శతకంతో పంజాబ్ కింగ్స్‌కు ఢిల్లీ కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. 264 పరుగుల ఛేదనలో దంచేస్తున్న ప్రియాన్స్ ఆర్య.. అక్షర్ పటేల్ వేసిన మూడో ఓవర్లో గాల్లోకి లేపిన బంతిని క్యాచ్ అందుకోబోయి ఎంగిడి కింద పడిపోయాడు. వెనక్కి పరుగెడుతూ కింద పడడంతో నేలకు అతడి తల బలంగా తాకింగి. దాంతో, నొప్పితో విలవిలలాడుతూ తల పట్టుకున్నాడు ఎంగిడి. హుటాహుటిన ఫిజియో వచ్చి పరీక్షించినా ఎంగిడి స్పందించలేదు.దాంతో, ఢిల్లీ ఆటగాళ్లు, అభిమానులు అసలు ఏం జరిగింది? అని షాక్‌లో ఉండిపోయారు. మైదానంలోకి అంబులెన్స్‌ను రప్పించారు. స్ట్రెచర్ మీద ఎంగిడిని అందులోకి ఎక్కించి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అత్యవసర వైద్యం, స్కానింగ్ పరీక్షల అనంతరం అతడి ఆరోగ్యంపై ఢిల్లీ యాజమాన్యం అప్‌డేట్ ఇవ్వనుంది. నొప్పితో ఎంగిడి మైదానం వీడడంతో అతడికి సబ్‌స్టిట్యూట్‌గా దుష్యంత్ చమీర వచ్చాడు.




# మెక్సికోలో వారణాసి సందడి

### -భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు
### -రాజమౌళి వీడియో వైరల్




భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నిర్మాతలలో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఈ ఈవెంట్‌కు హాజరై, అక్కడ వారణాసికి సంబంధించిన ఒక స్పెషల్ 'ప్రీ గ్లింప్స్'ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజమౌళి పంపిన వీడియో మెసేజ్ ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా వైరల్ అవుతోంది.

# రీ-రిలీజ్‌లో దుమ్మురేపుతున్న 'డార్లింగ్' ...

### రెండు రోజుల్లోనే రూ.9 కోట్లకు పైగా గ్రాస్!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన కెరీర్ ప్రారంభ దశలో చేసిన యూత్‌ఫుల్ లవ్ ఎంటర్టైనర్‌లలో ప్రత్యేక స్థానం సంపాదించిన చిత్రం డార్లింగ్. దర్శకుడు ఎ. కరుణాకరన్ తెరకెక్కించిన ఈ సినిమా అప్పట్లో క్లాసిక్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మళ్లీ గ్రాండ్ రీ-రిలీజ్‌తో థియేటర్లలోకి వచ్చి మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇటీవల విడుదలైన ఈ రీ-రిలీజ్ వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి భారీగా రెస్పాన్స్ రావడంతో కలెక్షన్లు కూడా దూసుకెళ్తున్నాయి. మొదటి రోజే ఈ చిత్రం రూ. 7 కోట్లకు పైగా గ్రాస్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. రెండో రోజు కూడా అదే జోరు కొనసాగిస్తూ రూ. 2 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ క్రమంలో కేవలం రెండు రోజుల్లోనే మొత్తం రూ. 9.36 కోట్ల గ్రాస్‌ను ఈ సినిమా రాబట్టినట్లు సమాచారం. ఈ రికార్డు కలెక్షన్లతో 'డార్లింగ్' రీ-రిలీజ్ సినిమాల్లోనే కాకుండా రీజనల్ భాషల చిత్రాల్లో కూడా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే దిశగా దూసుకెళ్తోంది. ముఖ్యంగా ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎంత పెరిగిందో ఈ రీ-రిలీజ్ కలెక్షన్లు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇక సినిమాలో ప్రభాస్ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, సంగీతాన్ని జి.వి. ప్రకాష్ కుమార్ అందించారు. చంద్రమోహన్, ప్రభు వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించారు. రొమాన్స్, కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్ కలగలిపిన ఈ చిత్రం ఇప్పటికీ అదే ఫ్రెష్ ఫీల్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది. 'డార్లింగ్' రీ-రిలీజ్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతూ, ప్రభాస్ స్టార్‌డమ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జోరు కొనసాగితే రీ-రిలీజ్ రికార్డులను తిరగరాయడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే త్వరలో ఫౌజీ చిత్రంతో ప్రేక్షకులని పలకరించబోతున్నాడు. ఈ మూవీ హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కనుండగా, ఈ చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయంగా తెలుస్తుంది. మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ కూడా ఇండస్ట్రీ రికార్డులు తిరగరాయడం ఖాయం అంటున్నారు.

# తల్లిగా అదే నా ఆకాంక్ష

సినీ స్టార్స్ పిల్లలు సినీస్టార్సే కావాలనుకుంటారు. అలాగే తమ పిల్లలు తమ లెగసీని కొనసాగించాలని స్టార్సందరూ ఆశిస్తుంటారు. ఆ మాటకొస్తే ఏ రంగంలోనైనా ఇది పరిపాటే. కానీ బాలీవుడ్ మేటి నటి అలియాభట్ ఆలోచనలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. తాను సినీస్టార్‌ని అయినంత మాత్రాన తన బిడ్డ కూడా ఇదే రంగంలో రాణించాలని తాను కోరుకోననీ. వృత్తి ఏదైనా అది కూతురు రాహాకు ఇష్టమైనదై ఉండాలనీ అలియా అంటున్నది. 'రహాను చూసినప్పుడల్లా నాకు ఆమెలో ఓ యోధ కనిపిస్తుంది. తను భవిష్యత్‌లో ఒలింపియన్ కావాలని కోరుకుంటున్నా. గ్లామర్ ప్రపంచంలోని ఒత్తిడి, అనిశ్చితిపై నాకు పూర్తి అవగాహన ఉంది. నా బిడ్డ వాటికి దూరంగా ఉండాలి. క్రమశిక్షణతో, శారీరక, మానసిక దృఢత్వంతో ముందుకెళ్లాలి. నా వరకు ఓ తల్లిగా.. తను క్రీడారంగాన్ని ఎంచుకుంటే బాగుంటుందని భావిస్తున్నా. కానీ అది కూడా ఆమె ఇష్టమే. ఎదిగేకొద్దీ తను ఎలాంటి మార్గాన్ని ఎంచుకుంటుందో చూడాలి' అని చెప్పుకొచ్చింది అలియాభట్.



# టాక్సిక్‌లో యాక్షన్ సన్నివేశాలు అదుర్స్


### దర్శకురాలు గీతూమోహన్ ప్రతిభ అద్భుతం అన్న యశ్




యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల జూన్ 4కు వాయిదా పడింది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న సత్య 'జెట్లీ'..

### -మే 1న థియేటర్లలోకి టేకాఫ్!




టాలీవుడ్ హాస్య నటుడు సత్య హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'జెట్లీ' విడుదలకు సర్వం సిద్ధమైంది. ఈ చిత్రం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుండగా.. విభిన్నమైన కథాంశాలతో అలరించే దర్శకుడు రితేష్ రాణా తెరకెక్కించిన ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు U/A సర్టిఫికేట్‌ను జారీ చేసింది. మరోవైపు ఈ సినిమా రన్‌టైం 2 గంటలుగా ఉండబోతున్నట్లు సమాచారం. సత్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. రియా సింఘా కథానాయికగా చేస్తోంది. వెన్నెల కిషోర్, హర్ష చెముడు, కబీర్ దుహాన్ సింగ్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. 'మత్తు వదలరా' ఫేమ్ రితేష్ రాణా తనదైన శైలిలో ఈ చిత్రాన్ని ఒక పవర్‌ప్యాక్డ్ కామెడీగా రూపొందించారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com